వెంకటాపురంలో ఎమ్మెల్యే పర్యటన



వెంకటాపురంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: వెంకటాపురం డివిజన్ పరిధిలోని టీచర్స్‌కాలనీలో బోహ్రా కమ్యూనిటీకి చెందిన శ్మశానవాటిక, ఎంఎస్‌డీ స్కూల్ వద్ద గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పర్యటించారు. బోహ్రా శ్మశానవాటిక, స్కూల్, కంటోన్మెంట్ నియోజకవర్గంలోని పెద్ద కమేళాను ఆనుకొని ఉందన్నారు. ఈ ప్రాంతంలోని 134 ఇళ్లకు సంబంధించిన డ్రైనేజీ వ్యవస్థ బోహ్రా శ్మశానవాటికకు, స్కూల్ కింద నుంచి వెళ్తోందన్నారు. దీంతో సమస్య తలెత్తిందన్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన సభ విజయవంతం చేయాలి



మాలల సింహగర్జన సభ వాల్‌పోస్టర్‌ని ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

అల్వాల్: సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని మల్కాజిగిరి మాల సంఘం నాయకులు తెలిపారు.గురువారం మహాబోధి ఫంక్షన్‌హాల్‌లో మాలల సింహగర్జన సభ వాల్ పోస్టర్‌ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, రాజ్ జితేంద్రనాథ్, నాయకులు ఎస్ఆర్.ప్రసాద్, చంద్రశేఖర్, ఇందిరా ప్రియదర్శిని, శంకర్, నాగరాజు, రాఘవన్, కృష్ణమూర్తి, సుధాకర్, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ గీత

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ స్థానిక నేతలతో కలిసి గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తీని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేస్తున్నారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా చౌరస్తాలో పాదచారులకు ఇబ్బంది కలుగకుండా ఉండే విధంగా రోడ్డును వెడల్పు చేయాలని కోరినట్లు కార్పొరేటర్ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవెంకటేశ్వర దేవస్థానం హుండీ లెక్కింపు దేవాదాయశాఖ అధికారి మోహన్‌రెడ్డి పర్యవేక్షణలో జరిగింది. రూ.3,77,410 ఆదాయం కానుకల రూపంలో వచ్చిందని దేవస్థానం ఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ప్రధాన అర్చకుడు ముడుంబై వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసి రమణాచార్యులు, వేణుగోపాలాచార్యులు, క్లర్క్ సుధాకర్, రాందాస్ సంతోష్, కన్న, ఆలాపన, గిరి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



కార్పొరేటర్ స్వర్ణరాజ్‌కు వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

కాప్రా: శివపురి, శంఖ్ కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణికి స్థానికులు వినతిపత్రం అందజేశారు. గురువారం కాలనీలో పర్యటన సందర్భంగా కార్పొరేటర్‌ను కలిసిన స్థానికులు సమస్యలు వివరించారు. పార్క్ చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్‌తో పాటు పూల మొక్కలతో పార్క్‌ను సుందరీకరించి, పిల్లలకు ఆట పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీ సమస్యలపై స్పందించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగయ్య, గోపి, ఆనంద్, పూర్ణచంద్ యాదవ్, పవన్, మల్లారెడ్డి, సంతోష్, సతీష్, శ్రీహరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నగదు బదిలీలో మోసం

పోచారం: నగదు బదిలీ చేయడం ద్వారా రూ. 79 వేల నష్టపోయిన ఓ బాధితుడు పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశాడు. సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని తూర్పు గోదావరి జిల్లా దివాన్ చెరువు గ్రామానికి చెందిన దాసరి సాయి జగదీష్ పోచారంలోని సింగపూర్ టౌన్‌షిప్‌లో ఉంటున్నాడు. ఓఎల్ఎక్స్ యాప్ ద్వారా ఫోన్ కొనుగోలు చేసేందుకు కిరణ్ అనే వ్యక్తికి రూ. 79 వేలు నగదు బదిలీ చేశాడు. కానీ, నగదు తనకు అందలేదని చెప్పడంతో మోసపోయినట్లు తెలుసుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పూలే గొప్ప సంఘ సంస్కర్త

బడుగు, బలహీన వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు విద్యాబుద్ధులు నేర్పిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కొనియాడారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. అదే విధంగా జోన్ వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు జ్యోతిరావు పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– ఉప్పల్/మల్కాజిగిరి జోన్ బృందం



మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్‌లో నివాళులు అర్పిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కుషాయిగూడలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



అంబేద్కర్‌నగర్‌లో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెలంగాణ సాంస్కృతిక రంగం చైర్మన్ వెన్నెల గద్దర్



సైనిక్‌పురిలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు



గౌతంనగర్‌లో మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సునీత



వెంకటాపురంలో నివాళులర్పిస్తున్నా కాంగ్రెస్ నాయకులు



రామంతపూర్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి

మెట్రో రైల్ కనెక్టివిటీని ఉత్తర హైదరాబాద్‌లో పెంచాలి

అల్వాల్: ఉత్తర హైదరాబాద్ ప్రాంతంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో, ఉద్యోగ రీత్యా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలకు ప్రయాణించడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు రెండో దశలో మెట్రో రైల్ కనెక్టివిటీని ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా మెట్రో సాధన సమితి సభ్యులతో కలిసి గురువారం హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎస్. రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. జేబీఎస్ నుంచి మేడ్చల్, ప్యారడైజ్ నుంచి కండ్లకోయ, తార్నాక నుంచి కీసర, బోయిన్‌పల్లి నుంచి గండిమైసమ్మ, జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు మెట్రో రైల్ కనెక్టివిటీని పెంచాలన్నారు. దీంతో హైదరాబాద్ నగరమంతా అభివృద్ధి చెందడమే కాకుండా ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్య కూడా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా మెట్రో సాధన సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మెట్రో ఎండీకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే, మెట్రో సాధన సమితి సభ్యులు

పీర్జాదిగూడ కార్పొరేషన్ అభివృద్ధే ధ్యేయం



మేడిపల్లి పర్వతాపూర్ సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న మేయర్ అమర్‌సింగ్

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి నుండి పర్వతాపూర్ ప్రధాన రహదారి సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ అమర్ సింగ్, 2వ వార్డు కార్పొరేటర్ సుభాష్ నాయక్, 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవిందర్ ముఖ్యఅతిదిగా పాల్గొని రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... నిత్యం అత్యంత రద్దీగా ఉండే మేడిపల్లి పర్వతాపూర్ ప్రధాన రహదారి గుంతల మయమై పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా సీసీ రోడ్డును పనులను ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీంరెడ్డి నవీన్‌రెడ్డి, సీనియర్ నాయకులు బండారి రవీందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి

మల్లాపూర్: గ్రంథాయాలనికి తనవంతుగా సహాయ సహకారాలు అందజేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం నాచారం ఎర్రకుంట కాలనీలో గ్రంథాలయాన్ని స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. తన వంతుగా మరిన్ని పుస్తకాలను కూడా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి, నాగేశ్వర్‌రావు, చిలుక శంకర్, భిక్షపతి, కనకారావు, లక్ష్మీనారయణ, నర్సింగ్‌రావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ కౌన్సిలర్ తుంగ తిరుపతి

తాగునీటి సరఫరాను మెరుగుపర్చండి



జలమండలి జీఎం వినోద్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ సునీత, కాలనీవాసులు

గౌతంనగర్: డివిజన్ పరిధిలోని హిల్‌టాప్ కాలనీ, రామాంజనేయనగర్, అయ్యన్‌నగర్, జేఎల్ఎస్‌నగర్, న్యూవెంకటేశ్వనగర్‌లో తాగునీటి సరఫరాను మెరుగుపర్చాలని కాలనీవాసులు గురువారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిశారు. వెంటనే ఆయన కాలనీవాసులను వెంట తీసుకొని మారేడ్‌పల్లిలోని జలమండలి జీఎం వినోద్‌ని కలిసి సమస్యలను తెలిపారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మారేడ్‌పల్లి రిజర్వాయర్ ద్వారా మహేంద్రాహిల్స్ ట్యాంక్ నుంచి మంచినీరు సరఫరా 7రోజులకు ఒకసారి వదలడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చలికాలంలోనే ఇలా ఉంటే వేసవిలో సమస్య తీవ్రంగా మారుతుందన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్, జలమండలి డీజీఎం విద్యాసాగర్, బీఆర్ఎస్ నాయకులు, మహిళ నాయకురాలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

శివాలయ పునర్నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం



సమావేశంలో ఆలయ పాలక మండలి సభ్యులు

రామంతాపూర్: శ్రీ మల్లికార్జునస్వామి (శివాలయం)లో గురువారం ఆలయ చైర్మన్ నామ్ రాజిరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ వెల్లంకి నరేందర్ ఆధ్వర్యంలో పాలక మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ కల్యాణ మండపంలో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని, ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై తీర్మానాలు చేసి ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణంతో పాటు ఇతర పనులు పూర్తి చేయడానికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మోత్కూరు శేఖర్‌బాబు శర్మ, సతీష్‌గౌడ్, బొడ్డు బాలయ్య, ముత్యాల జంగయ్య, మొగిలి లింగం, శోభ తదితరులు పాల్గొన్నారు.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సేవలు అభినందనీయం



రాజీవ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కుషాయిగూడ: సామాజిక సేవాబావనతో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సేవలు అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సీఎస్ఆర్‌లో భాగంగా మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, రాజీవ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన కోసం బెల్ సంస్థ రూ.21లక్షలు సమకూర్చింది. ఈ నిధులతో పాఠశాలలో చేపట్టిన ప్రహరీ, సంపు, టాయిలెట్స్, మెయిన్‌గేట్‌లను గురువారం స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, బెల్ జనరల్ మేనేజర్ కె. శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, బెల్ సిబ్బంది విశ్వనాథ్, కందుకూరి రవి, హెచ్ఎం నాగేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ గుమ్మడి జంపాల్‌రెడ్డి, దూసరి నవీన్‌గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన శాఖ ప్రారంభం



ఉప్పల్: చిలుకానగర్ బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన శాఖను గురువారం జనరల్ మేనేజర్ రితేష్‌కుమార్, డీజీఎం సుధాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకింగ్ రంగంలోని అన్ని రకాల సేవలను బరోడా బ్యాంక్‌లో వినియోగించుకోవచ్చన్నారు. ఇది హైదరాబాద్ జోన్‌లో 430వ శాఖ అని అన్నారు. తెలంగాణ రీజియన్‌లో 61వ శాఖ అని తెలిపారు. ముద్రా, ఎడ్యుకేషన్, చిన్న తరహా పరిశ్రమల లోన్‌లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఏస్ చంద్రశేఖర్ రీజినల్ మేనేజర్, చిలుకానగర్ శాఖ మేనేజర్ సందీప్ పాటిల్, వివిధ శాఖల మేనేజర్లు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర ఆర్‌యూబీ నిర్మాణానికి స్థల పరిశీలన

మల్కాజిగిరి: సఫిల్‌గూడ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద అత్యవసర ఆర్‌యూబీ(లో లెవెల్ సెక్షన్) నిర్మాణం కోసం రైల్వే, జీహెచ్‌ఎంసీ అధికారులు, కార్పొరేటర్ శ్రవణ్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. సఫిల్‌గూడ రైల్వే లెవెల్ క్రాసింగ్ మూసివేయడంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువయ్యాయని ఆనంద్‌బాగ్, ఉత్తంనగర్ ఆర్‌యూబీలపై ఒత్తిడి పెరిగిందన్నారు. సఫిల్‌గూడ వద్ద మరొక ట్రాక్ ఏర్పాటు చేస్తారన్నారు. అత్యవసర ఆర్‌యూబీ ఏర్పాటు చేయాలంటే రక్షణశాఖ భూమి కొంత కావాల్సి వస్తుందని రైల్వే అధికారులు తెలిపారని అన్నారు. పూర్తిస్థాయిలో నివేదిక సిద్ధ చేయాలని సూచించామన్నారు. కిషన్‌రెడ్డి సహాయంతో రక్షణశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు విష్ణుచౌదరి, రాజిరెడ్డి, జీహెచ్‌ఎంసీ అధికారులు సుదర్శన్, రజిత తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రవణ్

బోడుప్పల్‌ను హరితవనంగా మారుద్దాం

బోడుప్పల్: పార్కుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్‌లోని 1, 4, 19 ,21, 26 డివిజన్‌ల్లో గురువారం హెచ్ఎండీఏ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్‌యాదవ్ మాట్లాడుతూ.. అన్ని డివిజన్‌ల్లో పార్కులను అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిని మొక్కలను పరిరక్షించాలని కోరారు. బోడుప్పల్ నగర పాలక సంస్థను హరిత వనంగా మారుద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిశోర్‌గౌడ్, డితఃు చిరంజీవులు, 19వ డివిజన్ ఇన్‌చార్జి బొమ్మక్ శ్రీనివాస్, నేతలు పొద్దుటూరి వెంకటేశ్‌గుప్త, కాలనీవాసులు పాల్గొన్నారు.



అధికారులతో చర్చిస్తున్న మేయర్ అజయ్‌యాదవ్

నేడు దీక్షా దివస్

దుండిగల్: బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు శుక్రవారం గండి మైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు దీక్షా దివస్‌ను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరుకానున్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మౌలాలి: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి లబ్ధిదారులకు ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు. మౌలాలి డివిజన్‌కు చెందిన తస్లీమా సరియాకు రూ.36 వేలు, బిర్జీస్ ఫాతిమాకు రూ.16 వేలు, వాహబ్‌కు రూ.60 వేలు, గురు స్వామికి రూ.18 వేలు, శివయ్యకు రూ.42వేలు, శామ్యూల్ రాజ్‌కు రూ.1.10లక్షలు, సయ్యద్ ఆహాద్ పాషాకు రూ.1.5లక్షలు, మచ్చబొల్లారంకు చెందిన పద్మావతికి రూ.2లక్షలు, వినాయక్ నగర్‌కు చెందిన ఇందిరాభాయ్‌కు రూ.లక్ష ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రావుల అంజయ్య, అమీనుద్దీన్, ఉస్మాన్, సంతోష్‌నాయుడు, సాయిగౌడ్, ఇబ్రహీం, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

బోడుప్పల్: 26వ డివిజన్‌కు చెందిన డి.సోనియాకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.21,500 చెక్కును గురువారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి ప్రజలకు ఈ స్కీమ్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి పేదవాడు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 26వ డివిజన్ ఇన్‌చార్జి రాసాల మహేష్‌యాదవ్, నాయకులు ఎండీ అలీం పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న సంజీవ్‌రెడ్డి